# ముట్టడి



– ముదిగంటి సుజాతారెడ్డి

ఎక్సైజ్ వాళ్ళు హఠాత్తుగా తండా మీద విరుచుకుపడ్డారు. మీద పడ్డ వాళ్ళల్లో కొందరు ఖాకీ బట్టల వాళ్ళు కూడా ఉన్నారు. వాళ్ళు తండాలో సృష్టించిన బీభత్సానికి అంతులేదు.

వాళ్ళిట్లా వచ్చి మీద పడతారని కాస్త ముందు తెలిసినా మెగ్యా నాయక్ తను కాచే ఇప్ప సారాను భూమిలో పాతిపెట్టి దాచేవాడు. వాళ్ళు వచ్చే వాసనేదీ పసిగట్టలేదు. అకస్మాత్తుగా మీదపడ్డారు. వాళ్ళు ఎలా పసిగట్టారో ఏమో వాళ్ళు నేరుగా వచ్చి తండా మీదపడ్డారు. చేతుల్లో ఉన్న లాఠీలతో టప్ప టప్ప మని కుండలన్నీ పగులగొట్టారు. కుండల్లో ఉన్న ఇప్పసారా అంతా నేలపాలయింది. బట్టీల మంటలనార్పారు. జాడీల్లో నిల్వ ఉంచిన పాత సారానంతా ఒలకబోశారు. గంపల్లో, బస్తాల్లో కుక్కి పెట్టిన ఇప్ప పూలను నేల మీద ఎగజల్లారు. బూటు కాళ్ళతో తొక్కారు. బెల్లమంతా కింద సారాలో కలిసిపోయి నేలంతా బురద బురద అయింది. బూటు కాళ్ళతో తొక్కుతుంటే చిప్ప చిప్పమని చప్పుడు వస్తోంది.

సారా బట్టీ కోసం ఎంతో పెట్టుబడి పెట్టాడు మెగ్యా నాయక్. తమ్ముడు రాగ్యా, భార్య లక్ష్మి, ఇద్దరూ కొడుకులు బీమా సోమ్యాలు అందరూ ఆ సారా బట్టీలోనే పని చేశారు. మద్య నిషేధం ఉన్నప్పుడు ఇప్ప సారా, బెల్లంసారా బాగా అమ్ముడుపోయింది. మెగ్యా కాచే సారా కల్తీ లేకుండా బాగుంటుందని దూర దూరం నుంచి జనం వచ్చి క్యానుల్లో కొనుక్కుపోయేవాళ్ళు. అప్పుడూ ఎక్సైజ్ ఉద్యోగులతో, పోలీసులతో భయముండేది. ఎప్పుడు ఎవరు వచ్చి పడతారో తెలిసేది కాదు. కానీ ఎవరొచ్చినా ఏదైనా ముట్టజెప్తే ఇంత సారా పోస్తే ఏమన కుండా వెళ్ళిపోయే వాళ్ళు. మద్య నిషేధం కాలంలో మెగ్యా కుటుంబ సభ్యులు పొట్టకు, బట్టకు తిప్పలు లేకుండా గడిపారు. తండాలలో మిగిలిన కుటుంబాల సంగతి కూడా అలాగే ఉండేది. అప్పుడే మెగ్యా కూతురు పద్దో పెండ్లి ఘనంగా చేశాడు.

మెగ్యా సారా తయారు చేయడం తాత తండ్రుల నుండి నేర్చుకున్నాడు. వాళ్ళు వాళ్ళ తండ్రి తాతల నుంచి నేర్చుకున్నారని గర్వంగా చెప్తాడు. మెగ్యా కాచిన సారా ఒక్క చుక్క వేసుకుంటే చాలు అని చుట్టుప్రక్కల గ్రామాల జనం మెచ్చుకోలుగా చెప్పుకుంటారు. 'పట్నంల అయితే ఏవో విషం మందులు కలిపి కల్లు, సారా తయారు చేస్త రంట. ఆటిని తాగి జనం సచ్చిపోతరంట ! మెగ్యా చేసే సారా గలాసుల పోసి అగ్గిపుల్ల గీసివేస్తే భగ్గుమంది. అసొంటి నిక్కచ్చి సారా మెగ్యాది, అని జనం మెచ్చుకుంటారు. మద్య నిషేధం తొలగించిన తర్వాత మెగ్యా సారా ఎక్కువగా అమ్ముడు పోవడంలేదు. దూరం నుంచి క్యానుల్తో వచ్చే జనం రావడంలేదు. "విస్కీ, రమ్, బ్రాందీ, జిన్నులను అందంగా ఉండే సీసాల్లో పోసి కాగితం అంటించగానే

జనం ఆటికి ఎగబడ్తున్నరు. నా సారాల ఉన్న దమ్ము ఆటిల్లో ఎక్కడుంది ?" అని మెగ్యా మనసులో అనుకున్నాడు. బ్రూవరీల పేర్లతో పెద్ద పెద్ద సారా కంపెనీ వాళ్ళు మెగ్యా వంటి వాళ్ళ సారాను ఎప్పటికప్పుడు పట్టిస్తూతమ వ్యాపారం పడిపోకుండా చూసుకుంటారన్న విషయం మెగ్యాకేం తెలుసు ! కోట్లకు పడగలెత్తిన ఆ బడా సేట్లు బీదల పొట్టలు కొట్టేందుకు ఎంత డబ్బు విరజిమ్ముతున్నారో మెగ్యా ఎలా ఊహించగలడు ? మద్య నిషేధం ఉన్నప్పటి కన్నా ఇప్పుడు ఈ దాడులు ఎక్కువ కావడంలో ఉన్న కిటుకేమిటో పాపం మెగ్యాకు ఏం తెలుసు ?

"ఎంత మంచి సారా ! అయ్యో ఎంత సారా ! అంతా నేలపాలయింది!" అని ఏడ్చాడు మెగ్యా.

సార పారబొయ్యొద్దని వాళ్ళ కాళ్ళు పట్టుకుని "బాంచెను దొరా! గట్ల పారబోయకుండ్రి" అని ఏడ్చాడు. కాళ్ళ దగ్గరున్న మెగ్యాను పోలీసులు బూట్లతో తన్నారు. లాఠీలతో కొట్టారు. మెగ్యా తమ్మునికి, కొడుకులకూ దెబ్బలు తగిలాయి.

"గట్ల కొట్టకుండ్రి" అని బతిమాలుతున్న లక్కిని పోలీసులు దూరంగా తోశారు. లక్కి ఒకటే ఏడ్పు శాపనార్థాలు పెడ్తూ. తండా అంతా లొల్లి ! లొల్లి !

కిందపడిన మెగ్యా చెవుల్లో పట్నం నుంచి వచ్చిన లచ్మన్ నాయక్ ఒకప్పుడు అన్న మాటలు ప్రతిధ్వనించాయి.

"మెగ్యా ! మునుపటి లెక్క సారా పెట్టకుండ్రి. పెద్ద పెద్ద సారా కంపినోల్లు మిమ్మల్ని పట్టిస్తరు."

"లచ్మన్ చెప్పింది నిజమే ! గందుకే ఎక్సైజోళ్ళు, పోలీసోళ్ళు తండాను చుట్టుముట్టి ఆగంజేస్తున్నరు. మునుపటి లెక్క పైసల ముచ్చట మాట్లాడకుండ మొత్తం సారాను భూతల్లి పాలు చేస్తుండ్రు ! పాపం ! రామా నాయక్ సంగతి ఏమైందో ! గీయేడు పోరి పెండ్లి చేస్తనని ఆశలు పెట్టుకుండు. గిట్లయినంక పొట్టకు తిండే ఉండదు. ఇగ పెండ్లేం జేస్తడు!" అనుకున్నాడు మెగ్యా. ఎక్సైజ్ వాళ్ళు పోలీసులు దడదడమని వచ్చినట్లే వెళ్ళిపోయారు. వాళ్ళు వెళ్ళిపోయింతర్వాత ఏడ్పులతో పెడబొబ్బలతో ఆ ప్రాంతమంతా ప్రతిధ్వనించింది.

"ఇగ అందరు ఏం తిని బతుకుతరు ! ఈ ఏడు పజ్జొన్నలు పండలేదు. వానలే లేవు. ఏం పండుతయి ! ఏసిన ఇత్తనాలు ఏసినట్లే ఎండిపోయి మసిబొగ్గయినయి. ఎండకు భూమి పర్రె బారింది. ఇంకేం పంట పండుతది. గిప్పుడు సారా కూడా నేలపాలయింది. మల్ల ఎంత అప్పు తెస్తే గంతసార తయారైతది. గంత దనుక తండా మనుషులు ఏం తిని బతుకాలె ! —మెగ్యాలో ఆలోచనలు ఎడతెగకుంట సాగుతున్నాయి. కింద నుంచి లేవాలంటే మెగ్యాలో సత్తువ లేకుండా ఉంది. కాస్సేపటికి తండాలో లొల్లి చల్లారింది. శ్మశాన వాతావరణం ఏర్పడింది. తండా నిశ్శబ్దంగా నిర్జీవంగా ఉంది. రాత్రయింది. చీకట్లు ముసురుకున్నాయి. చిమ్మటల చప్పుళ్ళు తప్ప ఏమీ వినరావడం లేదు. ఆఖరికి చిన్న పిల్లల ఏడ్పులూ వినపడడం లేదు.

ఆ చీకట్లో ఓ పది మంది తుపాకులతో వచ్చారు. తండావాళ్ళనంత ఒక్కచోట సమావేశపరిచారు. కొందరేమో తుపాకులతో దూరంగా నిలబడ్డారు. తండా జనం ముందు నిలబడ్డ వాళ్ళల్లోంచి ఒకతను ముందుకు వచ్చి "తమ్ములూ !..." అని సంబోధించాడు. పొద్దున ఎక్సైజ్ వాళ్ళ, పోలీసుల దెబ్బలతో ఒళ్ళంతా హూనమైన తండా జనం ఓపికగా కూర్చున్నారు. అతడు చెప్పేది వింటున్నారు.

"తమ్ములూ ! మీరు భూస్వాముల ఆగడాలను సాగనియ్యొద్దు. మీరు వాళ్ళ పన్నాగాలను విచ్ఛిన్నం చేయాలి. దున్నేవాడిదే భూమి ! అందుకు ఉద్యమించాలి. కావలిస్తే తుపాకీ పట్టుకునైనా మీరు వాళ్ళ మీద పోరాటం సాగించాలి!" అలా చెప్పుకుంటూ పోతున్నాడు.

మెగ్యా లాఠీ దెబ్బల నొప్పులతో పక్కమీంచి లేవలేకపోయాడు. అయినా ఎలాగో అలా లేచి వచ్చి అక్కడ కూర్చున్నాడు.

సారాతో పాటు కుండలో మిగిలిన జొన్నలు కూడా నేలపాలయినయి.

గుడ్డ పేలికలో కట్టి పెట్టిన నూకలు తీసి లక్కి పొద్దు గూకినాక గంజి కాసింది. దాన్నే అందరూ తాగారు. పొద్దుట్నుంచి తిండిలేదు. పైగా దెబ్బలు. తన్నులు. లక్కి మంచినీళ్ళు కూడా తాగలేదు అప్పటికి. దెబ్బలతో మూలుక్కుంటూ నోరెండుకు పోతుంటే మంచి నీళ్ళయినా తాగుదామంటే ఇంట్లో నీటి చుక్క లేదు. ఈ యేడు వానల్లేక బావుల్లో నీళ్ళు కూడా లేవు. లక్కి దూరంగా ఉన్న వాగుల ఇసుక చెలిమ తవ్వి నీళ్ళు తెస్తున్నది. మంచి నీళ్ళకు ఇంత కరువైంది. తండకు కొంచెం దూరంగా నాగార్జున సాగర్ కాలువ ఉన్నది. అదేమో చాలాలోతు. ఆ నీళ్ళు కొంచెం తండకు ఒచ్చేట్లు చేస్తే ఎంత బాగుండు ! చెల్కలు, తరి పొలాలు అయ్యేవి. వానల్లేకపోయినా వరి పండుతుండె —ఇప్పుడు తాగుదామంటే నీళ్ళ చుక్కలేదు ఇంట్లో. దాహంతో ఎక్కిల్లు రాసాగాయి. గాయాల రక్తం కడుక్కుందామంటే నీళ్ళు లేవు. ఒంటి మీద నీళ్ళు పోసుకుని చల్లబడుదామంటే నీళ్ళు లేవు. తండాలో నీళ్ళు లేవు కానీ సారా మాత్రం నీళ్ళ లెక్క పారుతున్నది. "ఆ సారా తాగే బతుకుతుండ్రా మీరంత?" అని ఒకసారి పిల్లలకు చదువు చెప్పే పంతులు వచ్చి అడిగాడు. అది జ్ఞాపకం వచ్చి మెగ్యా పెదవులపై చిరు నవ్వు మెరిసింది. వెంటనే ఒక నిట్టూర్పు విడిచాడు.

"సదువు సెప్తనని ఒచ్చిన గా పంతులు సక్కగ నాలుగు రోజులుండలేదు. పోరలు

## థియేటర్లు బాగుంటేనే జనం



బట్టల వ్యాపారం నుంచి బాలీవుడ్‌కు వచ్చారు ఝూమూను గంధ్. వాళ్లకు ఇప్పటికీ మహారాష్ట్రలోని దేవోలీ గ్రామంలో బట్టల దుకాణముంది. "మొదట్లో 'నాయక్, రంగీలా' చిత్రాల్లోనూ 'నాయక్'కు ఫైనాన్స్ చేయమని నన్నడిగారు. అంతలో దాని హీరో సంజయ్‌దత్ జైలుపాలవటంతో చిత్రం మూలపడింది. తరువాత 'రంగీలా' చిత్రం ఎంత హిట్ అయిందో మీకూ తెలుసుగా? చరిత్ర సృష్టించింది. ఆ తరువాత రామూజీ ప్రవర్తన మారిపోయింది. అప్పట్లో 'దిల్ సే...' చిత్రంతో బిజీగావుంటూ మణిరత్నం కూడా మరోరకంగా ప్రవర్తించారు. తరువాత నా మిత్రులొకరు నన్ను సంజయ్‌లీలాభన్సాలికి పరిచయం చేశారు. 'హమ్ దిల్ దేచుకే సనమ్' వచ్చింది. 'రంగీలా' నాకు కీర్తినీ, 'హమ్ దిల్...' సంతృప్తినీ కలిగించాయి. నా అభిమాననిర్మాతలు రాజీవ్‌మేనన్, మన్సూర్‌ఖాన్. ఒకప్పుడు మణిరత్నం గారిని అభిమానించేవాణ్ని కాని, ఇప్పుడు కాదు!" అంటున్నారు ఝూము. థియేటర్లు బాగుంటేనే జనం సినిమాలు చూట్టానికి వస్తారని అంటున్న ఝూముతో ఏకీభవించక తప్పదు. ఎందుకంటే నేడు అంతా ఇళ్లలోనే సినిమాలు చూసేస్తున్నారు మరి!

## వారింట్లో పుట్టటం నా అదృష్టం!



అది ప్రముఖగాయనీమణులు లత, ఆశల చెల్లెలూ, మంగేష్కర్‌ల ఇంటి ఆడపడుచూ అయిన ఉషా మంగేష్కర్ అభిప్రాయం. "లతక్కయ్య పాటల కన్సర్ట్ వుందంటే మేమంతా కూర్చుని ఏ పాటలు పాడాలో ఎంపిక చేసుకునేవాళ్లం. స్టేజి సైజెంత, లైటింగ్ ఎలా వుంటుంది, సౌండ్ క్వాలిటీ, బట్టలు—ఇలా అన్నింటినీ దృష్టిలో పెట్టుకునేవాళ్లం. మేమంతా కలిసి ఓ టీమ్‌గా పని చేస్తాం. అక్కడ నేను పాడాల్సివస్తే "ముంగడా, జై సంతోషిమా, సుల్తానా సుల్తానా" లాంటి పాటలుండనేవుంటాయి. ఒక్కోసారి లతక్కయ్య పాటలు కూడా అవసరమైతే నేనే పాడేదాన్ని. లత, ఆశక్కయ్యల పాటలు తప్పించి నేనింతవరకూ మరెవ్వరి పాటలూ షోల్లో పాడలేదు, పాడనుకూడా. మరో జన్మంటూ వుంటే మళ్లీ ఆ యింట్లోనే పుడతా. ఈ అదృష్టం జన్మజన్మాలవరకూ కొనసాగాలనేదే నా వాంఛ!" అంటున్నారు ఉష. నిజమే మరి!

## రీమేక్ కాదు



ఇటీవల ఆంగ్లచిత్రం 'ఫాటల్ అట్రాక్షన్'ను హిందీలోకి రీమేక్ చేస్తున్నారనీ, దర్శకుడు రామ్‌గోపాల్‌వర్మ అనీ సమాచారం. దానికి రాము ఇలా అంటున్నారు—" రజత్‌ముఖర్జీ డైరెక్టు చేస్తున్న చిత్రమది. ఆయన కథను నాకు చెప్పిన తీరు నాకెంతో నచ్చింది. నా అభిప్రాయంలో డైరెక్షన్ అంటే కథను స్పష్టంగా చెప్పటమే! దీంట్లో ఊర్మిళ, సుస్మితాసేన్ హీరోయిన్లు. ఫాటల్ అట్రాక్షన్‌కు రీమేక్ కాదిది. అయినా సినీపరిశ్రమలో ఊహాగానాలు చాలా త్వరగా చెలరేగి విస్తరిస్తుంటాయి. ఆ తరువాత 'జంగిల్' అనే చిత్రాన్ని తీస్తున్నాను. ఇది వీరప్పన్ కథ ఆధారంగా తీయబోయేది. ఆ పైన షారూఖ్‌ఖాన్‌తో మరోచిత్రం మార్చిలో మొదలవుతుంది. అప్పటికి 'జంగిల్' పూర్తవుతుంది. సాధారణంగా చిత్రం పూర్తయ్యాక, మొదటి కాపీ బయటికి రాగానే నేను ఆ తరువాతి చిత్రం పనిలో కూరుకుపోతాను. ఇక దేన్నీ పట్టించుకోను" అంటున్నారు రాము. అందుకే అంత హాయిగా పుండగలుగుతున్నారు!

ఎంత గెదిమినా బడికి పోరైరి. బెదిరించినా పోరైరి. గా పంతులేంజేస్తడు. తబాదలా (బదిలీ) చేయించుకుని ఎల్లిపోయిండు. గప్పటి సంది మల్ల పంతులే రాలేదు. "ఆలోచనల్లో మునిగిన మెగ్యాకు మీటింగు అయిపోయిందన్న సంగతే తెలియలేదు. జ్వరంతో అతని ఒళ్ళు వేడెక్కుతున్నది. ముక్కు రంధ్రాల్లోంచి వేడి గాలులు వస్తున్నాయి. ఒళ్ళంతా నొప్పులు. పుండులా మారింది. మెగ్యా మెల్లగా లేచి గుడిసెకు పోయి నేలమీద పడిపోయాడు. తమ్ముడు, భార్య, కొడుకులు — అందరూ ఎక్కడున్నారో అతనికి తెలియదు. ఇంకా సూర్యోదయం కాలేదు. బుర్రు బుర్రుమని చప్పుడు చేస్తూ పోలీసు జీపులు వచ్చాయి. టక్కటక్కమని బూట్ల చప్పుడు చేసుకుంటూ పోలీసులు దిగారు. తండాను చుట్టుముట్టారు. ఒక్కొక్క గుడిసెలోకి దూరి నిద్రమత్తులో ఉన్న వాళ్ళని తుపాకులెక్కు పెట్టి బయటికి గుంజారు. తండా జనాన్ని గుడిసెల నడుమ ఉన్న ఖాళీ స్థలంలోకి తీసుకొచ్చారు.

జ్వరంతో స్పృహ లేకుండా ఉన్న మెగ్యా మెల్లగా చింతనిప్పుల్లాంటి కళ్ళు తెరిచాడు.

"గీ పోలీసులు ఎప్పటి పోలీసుల్లెక్క బక్కబక్కగా లేరు. ఒక్కొక్కలు బలిసె కండలు దేరి వున్నారు. మిలిటరీ పోళ్ళ లెక్కున్నరు. గీతుపాకులు సుత దొడ్డుగున్నయి !" అని అనుకుంటూ ఉన్న మెగ్యా కళ్ళు మళ్ళీ మూసుకుపోయాయి.

పోలీసుల్లోంచి ఎవరో పెద్దగా అరిచారు. పోలీసు అఫీసరేమో !...

"మీ తండాకు రాత్రి తుపాకులతో కొందరు వచ్చారు. వాళ్ళు ఎవరు ? వాళ్ళ జాడలు మాకు చెప్పండి ! వాళ్ళుండే దెక్కడో మాకు చూపించండి ! మీరేం భయపడొద్దు. మిమ్మల్నేం చేయం. వాళ్ళ జాడ మాకు చేప్తే చాలు".

ఆ గొంతు విని మెగ్యాకు గుండెల్లో భయమైంది. గుండె దడదడమని కొట్టుకుంది. జ్వరంతో మండిపోతున్న అతని ఒళ్ళు గజగజ ఒణికింది. మళ్ళీ అదే గొంతు —

"మాట్లాడండి ! మీరు నోర్లు విప్పాలి. ఇట్లా నిశ్శబ్దంగా ఉంటే లాభం లేదు. వాళ్ళ జాడలు చెప్పండి. మిమ్మల్నేం చెయ్యం."

మెగ్యా బలవంతంగా కనురెప్పలు కొద్దిగా విప్పి చూశాడు. తండా జనం ముఖాలు భయంతో బిగుసుకుపోయాయి. పక్కనే ఉన్న మెగ్యా తమ్ముడు రాగ్యా భయంతో ఉచ్చపోసుకున్నాడు.



అందరూ నిశ్శబ్దంగా నిలబడిపోయారు. వాళ్ళకు మాట్లాడే ఓపికా లేదు. నిన్నటి దెబ్బలతో వాళ్ళ ఒంటిమీద చర్మం చిట్లిపోయి రక్తం కారి గడ్డకట్టుకపోయింది. రాత్రి ఎవరికీ సరిగ్గా తిండిలేదు. ఇంకా ఏమైతుందో అని భయం ! నిద్రల్లేవు. అట్లా కునుకు పట్టిందో లేదో తెల్లవారుజామున పోలీసులు టక్కుటక్కుమని తుపాకులతో దిగారు. వాళ్ళకేం తోచడంలేదు. ఏం చెప్పాలో నోట మాట రావడంలేదు. మళ్ళీ పోలీసు ఆఫీసరు గొంతు —

"అసలు వాళ్ళింకా గుడిసెల్లో దాక్కుని వున్నారేమో ! అందుకే వీళ్ళు ఏం మాట్లాడుతలేరు. పొండి ! గుడిసెల్లో వెతకండి !"

వెంటనే ఎన్నో బూట్ల చప్పుళ్ళు టకటకమని వినిపించాయి.

నుల్క మంచాలను, గుడ్డ పేగుల మూటలను తుపాకులతో పొడిచారు. సత్తు గిన్నెలు, కంచాలు అటికలు, ముంతలు —అన్నీ గుడిసె బయటికి విసిరేశారు. అంతా సర్వనాశనం.

తండా జనమంతా కదలకుండా నిశ్శబ్దంగా కూర్చుండి పోయారు. కదిలితే ఏమైతదో అని వాళ్ళు వణికిపోతున్నారు.

కాసేపటికి గుడిసెల్లోంచి పోలీసులు దడదడమని బయటకు వచ్చి ఒక వరుసలో నిలబడ్డారు. మళ్ళీ ఆఫీసరు ఆర్డరు కోసం సిద్ధంగా ఉన్నారు.

ఆఫీసరు ముఖం ఎర్రబడింది.

"లంజ కొడుకులను కొట్టందే నోర్లు విప్పరు. వాళ్ళ జాడ తెలిసి కూడా చెప్పడం లేదు ! లాఠీలతో నోర్లు విప్పుతరు !" అన్నాడు.

అతని గొంతు కర్కశంగా ఉంది.

మెగ్యా కండ్లు జ్వరంతో మూతలుపడుతున్నాయి. ఏమౌతుందోనని భయంగా ఉంది. "రెడీ ! స్టార్ట్ !" అన్న కంఠధ్వని మెగ్యా చెవుల్లో ప్రతిధ్వనించింది.

అంతే !

పోలీసులు తుపాకులతో జనం మీద పడ్డారు. ఆడా మగా —చిన్నా పెద్దా భేదం లేకుండా విరుచుకుపడ్డారు. తుపాకులతో పొడిచారు ! గుద్దారు ! కొట్టారు ! బూట్లతో ఎక్కడ దొరికితే అక్కడ తన్నారు.

బూటు కాలు బలంగా వచ్చి దఢేల్‌మని మెగ్యా ఛాతి మీద పడింది.

"అబ్బా !" అని అరిచాడు మెగ్యా. ఆ తర్వాత అతనికి స్పృహ లేదు.

లక్కి ఎడ్పు లీలగా వినిపించి మెగ్యాకు కొద్దిగా మెలకువ వచ్చింది.

"తను చచ్చిపోయాడా !" అనుకున్నాడు. అంతే మళ్ళీ దభీమని బూటు కాలు అతని ముఖం మీదపడింది. పళ్ళూడి కింద పడిపోయాయి. నోట్లోంచి రక్తం ధారగా బయటికి కారింది. మొఖం నేలకు ఒరిగి పోయింది. అయినా దెబ్బలు ఆగలేదు. అతని వీపు మీద తుపాకీ పోట్లు పడ్డాయి. వీపంతా రక్తపు మడుగు అయింది. నేలకు కరచుకుపోయిన మెగ్యా కండ్లు తెరుచుకున్నాయి. తమ్ముడు, భార్య కొడుకుల కోసం చూశాయి ఆ కండ్లు. అతని కనుగుడ్లు కొద్దిగా అటు ఇటు కదిలిఆగిపోయాయి. ఇక తుపాకుల పోట్లు బూట్ల కాళ్ళ తన్నులు అతన్నేం చేయలేవు.

"స్టాప్ ! —స్టాప్ !" ఆఫీసరు గొంతు. దఢదడమని బూట్ల చప్పుళ్ళతో పోలీసులు ఉరికి జీపుల్లోకి ఎక్కారు. బుర్రుబుర్రుమని జీపులు బయలుదేరాయి. వేగంగా వెళ్ళిపోయాయి. తండా జనంలో ఎంత మంది చచ్చారో ఎంత మంది బతికారో వాళ్ళు పట్టించుకోలేదు.

ముట్టడించి తమ పని అయిపోయాక కోట నుంచి శత్రు సైన్యం వెళ్ళిపోతే ఎట్లా ఉంటుందో తండా అట్లా బీభత్సంగా మారింది.

●